Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కాదే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 26 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 23 - 7 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 స్థాపితం : 2015

## ధన్‌ఖడ్ రాజీనామా వెనుక నితీష్‌ను తప్పించే కుట్ర.. ఆర్జేడీ ఆరోపణ



**పాట్నా :** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా వెనుక బీజేపీ కుట్ర ఉందని రాష్ట్రీయ జనతాదళ్ సంచలన ఆరోపణ చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే నితీష్ కుమార్‌ను మార్చేందుకే ఇలా చేసినట్టు అసెంబ్లీలో ఆర్జేడీ చీఫ్ విప్ అఖ్తరుల్ ఇస్లామ్ షహీన్ అన్నారు. మంగళవారంనాడిక్కడ మిడియాతో అఖ్తరుల్ మాట్లాడుతూ, చాలాకాలంగా నితీష్ కుమార్‌కు ఉద్వాసన చెప్పేలా బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని, ఒక దశలో నితీష్‌ను ఉప ప్రధానిని చేయాలని కేంద్ర మాజీ మంత్రి అశ్వినీకుమార్ చౌబె మాట్లాడారని గుర్తు చేశారు. ఈ దశలో జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంలో బీజేపీ కుట్ర కనిపిస్తోందని అన్నారు. ఉపరాష్ట్రపతి వంటి రాజకీయ ప్రాధాన్యత లేని పదవిని ఇచ్చి నితీష్‌ను తప్పించాలని బీజేపీ భావిస్తోందని చెప్పారు.

**జేడీయూ ఖండన**

కాగా, ఆర్జేడీ నేత చేసిన ఆరోపణలను జేడీయూ సీనియర్ నాయకుడు శరవణ్ కుమార్ తోసిపుచ్చారు. నితీష్ కుమార్ బిహార్‌ను విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆయన ఇక్కడే ఉంటారని, అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయానికి సారథ్యం వహిస్తారని, రాష్ట్ర ప్రజలకు మరో ఐదేళ్లు సేవలందిస్తారని చెప్పారు. జగదీప్ ధన్‌ఖడ్ వైద్య కారణాలను పేర్కొంటూ ఉపరాష్ట్రపతి పదవికి సోమవారం రాత్రి రాజీనామా చేసారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## మహిళలకు గుడ్‌న్యూస్.. ఆడబిడ్డ నిధిపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




**నంద్యాల, (రాజధాని వార్తలు):** ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అభివర్ణిచంచారు. ఇవాళ(మంగళవారం) నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని ఉద్ఘాటించారు.

**ఆలయాలకు రూ.10 వేలు : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వ బుగ్గ ఆలయానికి రూ.4కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫొటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.

## గరుడ అయోధ్య రామ మందిరంపై తప్పుడు ప్రచారం

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో ఈనెల 29న అయోధ్య రాముడికి కల్యాణోత్సవం నిర్వహిస్తామని, దానికి రూ. 2,999 టికెట్ తీసుకోవాలని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కొందరు ఫ్లెక్సీలు పెట్టి టికెట్లు కూడా విక్రయిస్తున్నారు. భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి దేవస్థానం పండితులు ఇక్కడికి వచ్చి కల్యాణం క్రతువు నిర్వహిస్తారని ప్రచారం చేశారు. అయితే, ఈ విషయంపై విశాఖ గరుడ అయోధ్య నమూనా రామ మందిరం నిర్వాహకులు స్పందించారు. అయోధ్య రామ మందిరంపై కొందరు కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అందుబాటులో లేకపోవడం వలన తప్పుడు వార్తలు సర్క్యూలేట్ అయ్యాయని క్లారిటీ ఇచ్చారు. కళ్యాణం పేరిట జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని వివరించారు. కొందరు కావాలనే తప్పుడు ప్రింటింగ్ చేస్తున్నారని, దీనిపై పోలీసుల దర్యాప్తు జరుగుతుందని మందిరం నిర్వాహకులు పేర్కొన్నారు. విశాఖ సాగరతీరంలో ఏర్పాటు చేసిన గరుడ



అయోధ్య నమూనా రామమందిరం వద్ద ఈ నెల 29న కళ్యాణం నిర్వహించాలని నిర్ణయించామని కొండవీటి రామలింగేశ్వర శర్మ తెలిపారు. భద్రాచలం నుంచి బ్రాహ్మణ బృందం వచ్చి కళ్యాణం చేస్తారని, విశాఖ ప్రజలు కళ్యాణానికి హాజరు కావాలని కోరుతున్నట్లు తెలిపారు.

## ఏసీబీ కోర్టులో చెవిరెడ్డి ఎమోషనల్.. మద్యం వ్యాపారంపై తండ్రి చెప్పినట్టు..

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఏసీబీ కోర్టులో తన వాదనలు వినిపించుకునే క్రమంలో తుడా మాజీ చైర్మన్, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. తన తండ్రి, తన సోదరుడు మద్యం కారణంగానే చనిపోయారని న్యాయాధికారికి చెప్పిన చెవిరెడ్డి.. తనను మద్యం వ్యాపారం చేయవద్దని తండ్రి చెప్పినట్టు వెల్లడించారు. తండ్రి, తమ్ముడు చనిపోవడంతోనే తాను లిక్కర్ జోలికి వెళ్లలేదని, చేయని తప్పుకు శిక్షణ అనుభవిస్తున్నందుకు బాధగా ఉందని కోర్టులో ఎమోషనల్ అయ్యారు. కాగా, తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ చేయించుకు నేందుకు అనుమతి ఇవ్వాలని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఒకవైపు లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి మరోవైపు తుడా ఉచ్చు బిగుసుకుంటోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.380 కోట్ల పైచిలుకు ఇష్టానుసారంగా ఖర్చు చేసినట్లు విజిలెన్సు అధికారులు గుర్తించారు. ప్రభుత్వానికి దాదాపు 4300




పేజీల నివేదికను అందించారు. దీంతో ప్రతి పైసాకు చెవిరెడ్డి, అప్పటి తుడా అధికారులు లెక్క చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందులో ఎక్కువ శాతం నిధులు చెవిరెడ్డి తన సొంత ప్రయోజనాలకు వాడుకున్నట్లు ఆధారాలు గుర్తించారు. దాదాపు 90 శాతం నిధులను చంద్రగిరి నియోజకవర్గంలోని పనులకు మళ్లించినట్లు నివేదికలో పేర్కొన్నారు.

## ఢిల్లీలో టీడీపీ కార్యాలయం.. ఎంపీ కలిశెట్టి ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**ఢిల్లీ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఢిల్లీలో నిర్మిస్తామని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. దేశ రాజధానిలో టీడీపీ కార్యాలయం ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సూచించారని అన్నారు. ఈ మేరకు కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాలా ఖట్టర్‌ను కలిశామని.. ఢిల్లీలో టీడీపీ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరామని చెప్పుకొచ్చారు. గతంలో టీడీపీ కార్యాలయం కోసం స్థల పరిశీలన జరి గిందని గుర్తు చేశారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. ఇవాళ (మంగళవారం, జులై22) ఢిల్లీ వేదికగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు తీరుపై పార్లమెంట్‌లో మాట్లాడానని తెలిపారు. ప్రతి పంటకు బీమా ఉండాలని, పంట నష్టం జరగకుండా చూడాలని కోరామని అన్నారు. వైసీపీ రైతు ప్రభుత్వమని చెప్పింది.. కానీ పూర్తిగా రైతులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పంట బీమా క్లెయిమ్‌లో.. అత్యధికంగా 40 శాతం మంది రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారని వివరించారు. మొత్తం రూ. 6,604 కోట్ల పెండింగ్ బీమా క్లెయిమ్స్‌లో.. ఆంధ్రప్రదేశ్ రైతులకే రూ.2,565 కోట్లు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. 2022 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 30 లక్షల మంది రైతులు బీమా కోసం ఎదురు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాయలసీమ ప్రాంతం తీవ్రంగా ప్రభావితం అయ్యిందని తెలిపారు. కర్నూల్ జిల్లాలో 4 లక్షల మంది, అనంతపురంలో 3 లక్షలు, కడపలో 2 లక్షలు, సత్యసాయి జిల్లాలో 2 లక్షల మంది రైతులు పంట నష్ట బీమా పరిహారాన్ని పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రబీ, ఖరీఫ్ పంటల సీజన్‌లో జగన్ ప్రభుత్వం రైతులని నిర్లక్ష్యం చేసిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు.

## భక్తులకు అలర్ట్.. టీటీడీ కీలక నిర్ణయాలు

**తిరుమల, (రాజధాని వార్తలు):** తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి ఇవాళ (మంగళవారం జులై 22) సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలక మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని... కమిటీ నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు టీటీడీ ఈవో శ్యామలరావు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుధ్యం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు.




ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు టీటీడీ పాలక మండలి సభ్యులు. 320 ఆలయాలకు మైక్ సెట్లు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందు కోసం రూ.18కోట్ల నిధులు కేటాయించనున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు.

## వేల కోట్ల భూములు.. ఖరీదైన విల్లాలు.. వెలుగులోకి మాజీ మంత్రి అనిల్ అక్రమాలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** క్వార్ట్జ్ కుంభకోణం కేసు విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10 వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే నాయుడుపేట హైవే వెంట 50 ఎకరాల్లో స్వర్ణముఖి స్మార్ట్ సిటీ పేరుతో రియల్ వెంచర్‌కి తెరదీశారు. హైదరాబాద్‌లోని మణికొండ అల్కాపురి వద్ద హెవెన్లీ హోమ్స్ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అలాగే తుర్కయాంజల్ వద్ద గ్రీన్ మెడోస్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్స్ పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు పోలీసుల విచారణలో తేలింది.

## తెలంగాణ టెట్ 2025 ఫలితాలు వచ్చేశాయ్.. చెక్ చేసుకోండిలా..



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

# పచ్చి రొట్ట ఎరువుతో మట్టికి జీవం

## - పచ్చి రొట్ట ఎరువుల గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** పచ్చి రొట్ట ఎరువుతో మట్టికి జీవమని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పచ్చి రొట్ట ఎరువులకు సంబంధించి గోడ పత్రికలను జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తో కలిసి కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్ట పైర్లను వాడటం ద్వారా 25% ఎరువులు ఆదా అవుతుందన్నారు. పచ్చిరొట్ట ఎరువుతో మట్టికి జీవం ఉంటుందని, పచ్చిరొట్ట ఎరువులు/పి ఎం డి ఎస్ (వర్షాకాలానికి ముందు పొడి విత్తనాలు విత్తడం) వాడటం వలన నేల సారం పెంపు, నేల నిర్మాణం పటిష్టం, ఆరోగ్యకరమైన నేల, నేలలో పోషకాల వృధా తగ్గింపు, సాగు ఖర్చులు తగ్గిస్తుందని వివరించారు. 25% ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తాయన్నారు. రైతులు జీవన ఎరువులు వినియోగిస్తే 10% ఎరువులు ఆదా చేయవచ్చని, జీవన ఎరువులతో పంటకు బలం చేకూరుతోందన్నారు. దీనికి సంబంధించి డి.ఎం.(మార్క్‌ఫెడ్) వారిని మరియు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు మరియు రైతు సేవ కేంద్రాల వద్ద గోడ పత్రికలను ప్రదర్శించాలని ఆమె తెలిపారు. ప్రైవేటు డీలర్లు అందరూ కూడా ఈ గోడపత్రికను ప్రింట్ చేసి ప్రతీ డీలరు షాపు ముందు ప్రదర్శించాలని అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమములో కూడా విస్తృతంగా దీనిమీద అవగాహనా కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావుకు సూచించారు.

**జీవన ఎరువులు (బయోఫర్టిలైజర్స్)**

నత్రజని ఎరువులు రైజోబియం, అజోటోబాక్టర్, అజోస్పైరిల్లం, బ్లూగ్రీన్ ఆల్గే, అజోల్లా, మైకోరైజా, వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఫాస్పరస్ కరిగించు ఎరువులు, పొటాష్ కరిగించు ఎరువులు నేలలోని పోషకాలను కరిగించి పంటకు అందిస్తాయన్నారు.

**జీవన ఎరువులు (బయోఫర్టిలైజర్స్) వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు**

జీవన ఎరువుల కాలపరిమితి 36–12 నెలలని, గడువు మించని ఎరువులు వాడాలన్నారు. రసాయనిక ఎరువులు, కీటకనాశకాలతో కలిపి వేయకూడదని వివరించారు. నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వాడటం మంచిదని, పూర్తి వివరాలకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని తెలుపుతూ రైతులకు పచ్చి రొట్ట ఎరువులను ఆయన అందజేశారు.

ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సీ పత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. మోహన్ రావు, జిల్లా గృహనిర్మాణ శాఖ పథక సంచాలకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు వ్యక్తిగతంగా పర్యటించి అర్జీలను పరిష్కరించాలి

## - అర్జీల స్థితి కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి సమాచారం తెలుసుకోవాలి - పి జిఆర్.ఎస్.కు 213 అర్జీలు : కలెక్టర్ విజయ క్రిష్ణన్





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, కె ఆర్ ఆర్ సీ పత్యేక డిప్యూటీ కలెక్టర్ ఎస్ సుబ్బలక్ష్మి, జిల్లా గృహనిర్మాణ శాఖ పథక సంచాలకులు శ్రీనివాస్‌లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్‌లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్‌లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల స్థితి మరియు సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 213 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పథక సంచాలకులు శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పంచాయతీ అధికారి ఈ. సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పాటుపడండి : మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రైతులకు సేవ చేసే మహాభాగ్యం వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా లభించిందని, నిరంతరం వారి సంక్షేమానికి నూతన పాలకవర్గం పాటుపడాలని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పి.ఎ.సి.ఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అధ్యక్షులుగా లెంక బంగారునాయుడు, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పిఎసిఎస్) పరిధిలో గల గ్రామాల రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, ఖరీఫ్ రుణాలు అందజేసి రైతులను ఆదుకుంటే, వారంతా ప్రభుత్వానికి, తద్వారా పార్టీకి చేరువ అవుతారని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోపాలరాజుకు, సొసైటీ అధ్యక్షునిగా బంగారు నాయుడికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అవకాశమిచ్చారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రైతులకు విశ్వాసంతో సేవలు అందజేయాలని సూచించారు. ప్రజల్లో విశ్వాసం ఉన్నవారికి, పార్టీకి విధేయులైన వారికి పదవులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన బంగారు నాయుడు 1983 నుంచి పార్టీకి విధేయుడుగా ఉన్నాడని, అందుకే ఈ పదవి దక్కిందని అన్నారు. మాజీమంత్రి, జనసేన పీఏసీ సభ్యురాలు పడాల అరుణ మాట్లాడుతూ, నూతన పాలకవర్గం హయాంలో మండల రైతుల కష్టాలు తీరుతాయి అన్నారు. నిరంతరం రైతు సేవలో నిమగ్నమై పనిచేయాలని సూచించారు. వైకుంఠం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ, ఏఎంసి చైర్మన్ పి వి వి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి , బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ రెడ్డి పావని, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ జి. గోవింద, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు రైల్వే పాస్‌లు పునరుద్ధరించాలి : కేంద్ర మంత్రిని కోరిన జర్నలిస్టు సంఘాలు



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** కోవిడ్ సమయంలో నిలిపివేసిన రైల్వే రాయితీ పాస్‌లను జర్నలిస్టులకు తిరిగి మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్తంగా కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కి గుంటూరు జిల్లా క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “ రైల్వే పాస్‌ల విషయాన్ని తప్పకుండా పార్లమెంటులో ప్రస్తావిస్తాను. నిలిపివేసిన రాయితీ పాస్‌లు మళ్లీ అమలులోకి రావడానికి నా వంతు కృషి చేస్తాను,” అని హామీ ఇచ్చారు. వినతిపత్రంలో, గ్రామీణ మరియు ప్రాంతీయ స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రైలు ప్రయాణం ఎంతగానో అవసరమని, రాయితీ పాస్‌ల పునరుద్ధరణ జర్నలిస్టుల కోసం ఎంతగానో ఉపయోగపడుతుందనీ పేర్కొన్నారు. ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సౌకర్యార్థం పాస్‌ల మళ్లీ ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు బోస్క సువర్ణబాబు, జనరల్ సెక్రటరీ కేశంసెట్టి శ్రీనివాస్, మోపర్తి సువర్ణరాజు, యదనపుడి ఆరుద్ర, గాజుల బ్రహ్మం,బిరుదుల రాజేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ & వెల్ఫేర్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి



**తిరువూరు, (రాజధాని వార్తలు):** తిరువూరు పట్టణ టైలర్స్ & వెల్ఫేర్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్. పట్టణంలోని మహిళా టైలర్స్‌లకు పది రోజుల్లో వెయ్యి డ్రస్ మెటీరియల్స్ ఇస్తాను. నెల రోజుల్లో వాటిని చుడిదార్లుగా కుట్టి నాకు ఇవ్వండి. వాటికి ప్రత్యేకంగా ఒక లోగో తయారు చేద్దాం. మనమందరం కలిసి పట్టణంలో ఒక సెంటర్లో బహిరంగంగా “తిరువూరు టెక్స్ టైల్స్” పేరిట విక్రయించి నూతన ఒరవడిని సృష్టిద్దాం.వాటి ద్వారా మహిళా టైలర్స్‌ల్లో ఉన్న నైపుణ్యత వెలుగులోకి రావడమే కాక, ఆర్థికంగా స్థిరపడతారు. ముఖ్యమంత్రి చంద్రబాబును నిన్న కలవడం జరిగింది. నా పనితీరుపై సీఎం చంద్రబాబు ప్రోగ్రెస్ రిపోర్ట్ ద్వారా 66.4% ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా దర్జీలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే కొలికపూడి.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా “ఏడుకొండలు”



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులుగా గజపతినగరంనకు చెందిన ఏడుకొండలు నియమితులయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యక్షులు, వివిధ విభాగాల కన్వీనర్ల పేర్లను సోమవారం ప్రకటించినట్లు మండల పార్టీ అధ్యక్షులు మేటితోటి భాస్కర్ సోమవారం విలేకరులకు తెలిపారు. అలాగే గజపతినగరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వినర్‌గా మజ్జి రామారావును నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరికి మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్, ఇతర సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

# కరాటే కిక్ బాక్సింగ్‌లో బ్లాక్ బెల్ట్ సాధించిన పిల్లా హేమంత్ కుమార్

## - గ్రాండ్ మాస్టర్ సోకి జి ఆనంద్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ అందుకున్న పిల్లా హేమంత్ కుమార్






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రెడ్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ ఇంటర్నే షనల్ ఫౌండర్, ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్, గ్రాండ్ మాస్టర్ (10వ డాన్ - రెడ్ బెల్ట్ ) హోల్డర్ అయిన సోక్. జి.ఆనంద్ ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థి నేషనల్ కరాటే మరియు కిక్ బాక్సర్ అయిన పిల్లా హేమంత్ కుమార్‌కు 20 జూలై 2025న బ్లాక్ బెల్ట్ డిప్లొమా 3ర్డ్ డాన్ ఇవ్వడం జరిగింది. పిళ్ళా హేమంత్ కుమార్ ఆల్ ఇండియా అండర్ 14, అండర్ 16 (1992 మరియు 1994లో స్వర్ణ పథకాలు సాధించారు. 2021, 2022 లో జరిగిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు ద్వితీయ మరియు ప్రథమ స్థానం గెలుపొందారు. ఆంధ్ర రాష్ట్ర ప్రొఫెషనల్ కిక్ బాక్సింగ్ లీగ్ 2023 - 86 కేజీల విభాగంలో ప్రథమ స్థానం మరియు టైటిల్ బెల్ట్ సాధించారు.బెల్ట్ గ్రేడింగ్ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ సోక్. జి.ఆనంద్ మాట్లాడుతూ కొత్తగా శిక్షణ కేంద్రాలు రెడ్ డ్రాగన్ సంస్థ కరాటే, కిక్ బాక్సింగ్ మరియు ఎం ఎం ఏ బ్రాంచ్లు మధురవాడ, అప్పన్నపాలెం, నాయుడు తోటలో మొదలుపెట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. శిక్షణ తీసుకోదలుచుకున్న వారు స్కూల్స్ మరియు పర్సనల్ ట్రైనింగ్ కొరకు ఆయన సీనియర్ స్టూడెంట్ మరియు మాస్టర్ బ్లాక్ బెల్ట్ పిల్లా హేమంత్ కుమార్‌ని సంప్రదించమని అన్నారు. సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు 7893812411.

# 47వ డివిజన్ కంట్రోల్మెంట్ పరిధిలో బంగారమ్మ గుడి వద్ద నుండి బాబు షూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి










**విజయనగరం, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం సాగిస్తున్న మోసపూరిత పాలనను, ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా సమయాన్ని వృథా చేస్తున్నారన్న విషయాన్ని వార్డుల్లో ప్రజలకు తెలిసేలా వివరించాలని వైసీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్ల ఏడాదిలో ప్రజలు ఎంత నష్టపోయారని సంగతిని వార్డుల్లో ఇంటింటికి వెళ్లి వివరించారు. మేము ఎన్నికల కోసం రాలేదు, వాస్తవాలు తెలుసుకోండి, పదేపదే మోసపోకండి అని చెప్తూ.. వాలెంటైర్లకు 10 వేలు ఇస్తామని రద్దు చేసిన ఘనత, జాబ్ క్యాలెండర్, ఫీజు రియం బర్స్మెంట్ బకాయిలు గాలికి వదిలేయటం, యువతకు 3 వేలు ఇస్తామని చెప్పి ఆశలు చూపించడం, మహిళలకు 1500 ఇవ్వ కపోవడం, 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడం, మహిళలకు ఉచిత బస్సు కల్పిస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పిన టువంటి ప్రజా ప్రతినిధులు, సుపరిపాలనలో తొడి అడుగు అంటూ పల్లెలకు పట్టణాలకు వచ్చే కూటమి నాయకులను హామీల అమలుపై నిలదీయాలని సూచించారు. మీకు అండగా వైసిపి ఎల్లప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోరల్ లీడర్ ఎస్ వి వి రాజేష్, నగర పార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సంగం రెడ్డి బంగారు నాయుడు, స్థానిక కార్పొరేటర్ పట్నాన పైడిరాజు, జోనల్ ఇన్చార్జులు దూబే, కాళ్ల సూరిబాబు, ఈశ్వర్ కౌశిక్, స్థానిక కార్పొరేటర్లు తాళ్లపూడి పండు, బొద్దూరు లక్ష్మణరావు, సుంకర నారాయణస్వామి, విన్నింటి సూర్యనారాయణ, బోనుల ధనలక్ష్మితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## సీతం ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇ.సి.ఇ) విద్యార్థులు ఇండియన్ బయో మెడికల్ స్కిల్ కన్సోర్టియం (ఐ.బి.ఎమ్.ఎస్.సి) పారిశ్రామిక సందర్శన






**విజయనగరం, (రాజధాని వార్తలు):** సీతం ఇంజనీరింగ్ కళాశాల చివరి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఇ.సి.ఇ) విద్యార్థులు విశాఖపట్నంలో ఉన్న ఇండియన్ బయో మెడికల్ స్కిల్ కన్సోర్టియం (ఐ.బి.ఎమ్.ఎస్.సి) ను సందర్శించారు. ఐ.బి.ఎమ్.ఎస్.సి లో సైంటిస్ట్ దుర్గాంకిత, నరేష్ మరియు సుందరి అనే ఉద్యోగులను విద్యార్థుల కోసం కేటాయించారు. వీరు వైద్య పరికరాల డిజైన్ మరియు తయారీ గురించి వివరించారు. ఎక్స్-రే ఉత్పత్తి, రేడియోగ్రఫీ, ఫ్లోరోస్కోపీ, ఎక్స్-రే యంత్రాలలో ఉపయోగించే సాంకేతికత, ఎక్స్-రే పరికరాల సంస్థాపన మరియు విడదీయడం, ఎక్స్-రే పరికరాలలో తప్పులను కనుగొనడం మరియు సమస్యలను తొలగించడం, ఎక్స్-రే మరియు రేడియాలజీ పరికరాల క్రమాంకనం, ఎక్స్-రే సర్వీసింగ్‌లో భద్రత గురించి వివరించారు. ఐ.బి.ఎమ్.ఎస్.సిలో విద్యార్థులకు అందిస్తున్న ఇంటర్న్ షిప్స్ గురించి వివరించారు. ఈ పారిశ్రామిక సందర్శనకు దాదాపు 65 మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ పారిశ్రామిక సందర్శనకు అనుమతిని మంజూరు చేసినందుకు ఉపాధ్యా యులు మరియు విద్యార్థులు సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తికి, డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణరావుకి, ఐ.బి.ఎమ్.ఎస్.సి శాస్త్రవేత్తలకు, మేనెజ్మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ వైద్యసేవలకు ప్రశంసాపత్రాలు... అభినందించిన కలెక్టర్ అంబేద్కర్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** వైద్యారోగ్య శాఖలో ఉత్తమ సేవలను అందించిన డాక్టర్లు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అభినందించారు. తమ ఛాంబర్లో సోమవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నెల 11న జరిగిన అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా, వైద్య శాఖలో విశేష ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసా పత్రాలకు లక్కీడిప్ ద్వారా ఎంపిక చేశారు. ఇలా ఎంపికైన వైద్యాధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను, నగదు బహుమతి క్రింద చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరింత మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. పిపిఐ యుసిడిలు ఎక్కువమందికి వేసినందుకుగాను చీపురుపల్లి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ ఉషారాణికి రూ. 8 వేలు, అలాగే ఎక్కువ వాసెక్టమీ శస్త్ర చికిత్సలు నిర్వహించిన పోలిపల్లి పి హెచ్ సి డాక్టర్ టి.తిరుపతి స్వామికి రూ. 7వేలతో పాటు ప్రశంసా పత్రాలను కలెక్టర్ అందజేశారు. అదేవిధంగా ఆర్ఎంఎన్‌సిహెచ్ఏ కౌన్సిలర్ ఎ.నాగమణి, మోటివేటర్ ఎస్.గమ్య, ఎం.ఎరుకలమ్మకు రూ. 2,500 చొప్పున నగదు బహు మతిని, ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా ముగ్గురు పిల్లలకంటే ఎక్కువ ఉన్న చంద్రకళ, ఈశ్వర్రావు దంపతులు, ఈడ పైడితల్లి, సన్యాసిరావు దంపతులు, కోరాడ సునీత, వెంకటరమణ దంపతులు, హేమలత, మహేష్ దంపతులకు, వేసెక్టమీ యాక్సెప్టర్ అడపా సురేష్, ఎన్‌జెక్టబుల్ యాక్సెప్టర్ వానపల్లి రమ్యకు రూ.5,000 చొప్పున నగదు బహుమతిని అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్ జీవన రాణి, ఇంచార్జి గణాంకాధికారి సంధ్యారాణి, డెమో వి.చినతల్లి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల విద్యపై నిర్లక్ష్యం తగదు

### - రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** గిరిజనులకు మెరుగైన విద్యనందించేందుకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కొన్ని గిరిజన పాఠశాలలకు ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం పట్ల రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల తీరుపై పత్రిక లలో వచ్చిన కథనాలపై ఆయన స్పందించారు. వివిధ కారణాల వల్ల ఇప్పటికీ ఆదివాసీలు విద్యకు దూరమవుతున్నారని,పక్కా భవనాలు, ఉపాధ్యాయులు వున్న చోట, ఉపాధ్యాయుల నిర్లక్ష్య వైఖరి వల్ల చిన్నారులు విద్యకు దూరం కావడం శోచనీయమన్నారు. మన్యం జిల్లాలో ఇటువంటి పాఠశాలలు ఇంకా ఎన్ని వున్నాయి, ఎందుకు సంబంధిత అధికారులు పాఠశాలలను పర్యవేక్షణ చేయడం లేదనే అంశాలపై జిల్లా యంత్రాంగం నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భవిష్యత్‌లో ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూడాలని, గిరిజనులు చదువుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 35 ఫిర్యాదులు స్వీకరణ

### - సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలకు ఆదేశాలు





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** ప్రతి సోమవారం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల వేదికలో ఈ రోజు మొత్తం 35 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ఆస్తి సంబంధిత వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత సంఘటనలు వంటి వివిధ అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును సానుకూలంగా విని, సంబంధిత అధికారులకు తక్షణమే దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పేర్కొంటూ, "ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరుగుతూ ఉండేందుకు నిరంతరం కృషి చేస్తాము," అని తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో తీసుకొని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను పోలీస్ వద్ద వ్యక్తపరిచి సహకరించవలసిందిగా కోరుతున్నారు.

## మద్యం కుంభకోణంలో వైసిపీ బడా నేతలు

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** భీమునిపట్నం మద్యం కుంభకోణంపై భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. 2019-24 మధ్య కాలంలో అధికారంలో ఉన్న వైసిపీ ప్రభుత్వం కుంభకోనాల రికార్డు సృష్టించిందని అన్నారు. వైసిపీ అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాలకే మద్యం పాలసీని రద్దుచేసి వైకాపా బడా నాయకులకు అనుకూలంగా నూతన మద్యం పాలసీని తీసుకొని వచ్చారని మద్యం కుంభకోణంపై సిట్ విచారణలో వెలుగు చూస్తున్న నిజానిజాలు దేనికి సంకేతమని ప్రజా ప్రతినిధులుగా ఉన్నతమైన పదవుల్లో ఉండేవారు నేడు కోర్టు మెట్లు ఎక్కడం తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కోల్పోయామని అన్నారు. నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని ఉపాధ్యాయులను మద్యం దుకాణాలు వద్ద కాపలాపెట్టి మద్యం అమ్మకాలు జరిపించారని జగన్ రెడ్డి ఎంత విలువలతో కూడిన పాలన అందించారో అర్థమవుతుందని మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన సొమ్ముతో బినామి సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన ఘనత వైసీపీదే అని ప్రమాదకరమైన మాదక ద్రవ్యాలతో తయారు చేసిన మద్యం ద్వారా వేలమంది ప్రాణాలు కోల్పోయారని కుంభకోనాలకు నాంది పలికిన చీడపురుగులను ఏరి పారేయాలని అప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ కలుగ చేసుకొని అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని గంటా నూకరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## 51వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ ఉత్తర నియోజకవర్గం 51 వ వార్డు మాధవదార వుడా కోలని, కళింగనగర్‌లో 70 లక్షల రూపాయల వ్యయంతో కల్వర్ట్, సీసీ రోడ్లు, మరియు పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం మాధవదార వుడా కాలనీలో అలాగే కళింగ నగర్ ప్రాంతాల్లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మరియు 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా విశాఖ నగర మేయర్ పీల శ్రీనివాస్, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు పెనుమత్స విష్ణుకుమార్ రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో జోన్- 5 జోనల్ కమిషనర్ రాము, ఈఈ దిలీప్, ఏఈ రత్నాకర్, వర్క్ ఇన్స్పెక్టర్లు శ్యామ్,రఘు,రాజు, 51వ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు బుడుమూరు తిరుమల రావు,పైడి ప్రతాప్, సారిక నూకరాజు, కొత్తపల్లి రాణి, ఉప్పాడ అప్పలరాజు, మారుబాక చిన్నారావు, రెయ్యి గణేష్,ఉప్పాడ భాస్కర్, ప్రధాన సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సృష్టి.. స్థితి.. లయంలో గాజా

యుద్ధ బీభత్సాన్ని వ్యక్తం చేయలేని భాష ప్రపంచం లోనే ఉండదు. యుద్ధం ఏ స్థాయిదైనా కావచ్చు. అది ఆదిమ తెగల మధ్యదీ కావచ్చు, సమ ఉజ్జీల మధ్యదీ కావచ్చు. భాషలో ఒకపట్టాన వర్ణించలేని యుద్ధాలు చాలా అరుదు. మానవ సమూహాలన్నీ ఏదో ఒక దశలో యుద్ధంతో సహజీవనం చేశాయి. అందుకే వీర కావ్యాలూ గాథలూ లేని మానవ సమూహమే లేదు. కానీ నిరంతర బీభత్సమై, కిరాతకమై, నరమేధమై, సర్వస్వ హననమైన యుద్ధాలు మనుషుల విషాద వ్యక్తీకరణ సామర్థ్యానికే సవాలుగా నిలుస్తాయి. ఆ యుద్ధాలకు దూరంగా నివసించే మనుషులకు అదింకా కష్టంగా మారుతుంది. 2023 అక్టోబరు 7 నుంచి గాజాలో జరుగుతున్న జీవన విధ్వంసంపై ఇంకా గొంతుకలు పూర్తిగా పెగల్లేని పరిస్థితే ఉంది. మాటలకు తడుముకోవటమే ఉంది. వాక్యాల కోసం వ్యాకులత చెందటమే ఉంది. భావాల కోసం భాషలను గాలించటమే ఉంది. దృశ్యాలను ప్రదర్శించలేని అశక్తతే ఉంది. మన అనుభవం పూర్తిగా ఆకళింపు చేసుకోలేని, ఊహించుకోలేని విచ్ఛిన్న, విషాదకర, వివర్ణ పరిస్థితి గాజాలో నెలకొంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! కిందామీదా పడుతూ నిటారు కఠిన కొండ శిలలను ఎక్కి చుట్టూ పరచుకున్న ప్రపంచాన్ని ఎంత మేరకు చూడగలమో అందులో వెయ్యోవంతు స్థాయి లోనే ఇప్పుడు గాజా బీభత్సాన్ని చూడగలం. అది అసంపూర్ణం. అసమగ్రం. అయినా ఆ పరిమిత దృశ్యమే అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. జరుగుతోన్న దారుణాలకూ కిరాతకాలకూ చరిత్ర మూలాల్లోకి వెళ్లేలా చేస్తోంది. సరిహద్దు గోడలనూ, ఇనుపముళ్ల కంచెలనూ పగల గొట్టి హమాస్ తీవ్రవాద ప్రేరేపితులు (2023 అక్టోబరు 7) ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1200 మందికి పైగా చంపేశారు. ఎంతో మందిని బందీలుగా పట్టుకెళ్లారు. ఆ దారుణాన్ని అందరూ ఖండించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తినీ, సాంస్కృతిక భిన్నత్వాన్నీ మనసా వాచాకర్మణా కోరుకునే వారిని నిలువెల్లా కలచివేసిన సంఘటన అది. అయినా హమాస్ లాంటి సంస్థలను ఎదుర్కొనటానికి యుద్ధాన్నే పరిష్కారంగా వారు భావించటం లేదు. ఏదో ఒక మిషతో గాజాపై యుద్ధాలు ప్రకటించటం, దాడులు చేయటం ఇజ్రాయెల్‌కు కొత్తకాదు. 2014 నాటికే గాజాపై 12 సార్లు ఇజ్రాయెల్ యుద్ధానికి పాల్పడిన విషయాన్ని ప్రముఖ ఫ్రెంచ్ చరిత్రకారుడు జీన్ పియర్ ఫిలియు పదేళ్ల కిందటే చెప్పారు. ఆ యుద్ధాల్లో ఇజ్రాయెల్ వేలాది మందిని చంపేసింది. అనేక భౌతిక సౌకర్యాలను విధ్వంసం చేసింది. మధ్య ఆసియాలోనే కాదు, ప్రపంచంలోని ఏ దేశమూ ఇజ్రాయెలంత శత్రుదుర్భేద్యంగా ఉండదు. ఏదో చేస్తారన్న అనుమానంతో, అంచనాతో, ముందుగానే పడగొట్టాలనే ఆలోచనతో చుట్టుపక్కల దేశాలపై దాడులు చేయటంలో ఇజ్రాయెల్‌కు సాటి వచ్చే దేశమేదీ లేదు. అత్యాధునిక ఆయుధాలతో, డ్రోన్లతో, సైబర్ సెక్యూరిటీతో, క్షిపణి రక్షణ వ్యవస్థలతో, పటిష్ఠ గూఢచర్యంతో, అణ్వస్త్రాలతో ఇజ్రాయెల్ నెలకొల్పుకున్న ఆధిపత్యాన్ని సవాల్ చేయగలిగిన పరిస్థితి ఇరుగు పొరుగున కనపడదు. అయినా హమాస్ దాడితో తన అస్తిత్వానికే ముప్పు ఏర్పడిందనే కారణంతో గాజాపై 20 నెలలుగా కనీవినీ ఎరగని రీతిలో దాడులు చేస్తోంది. ఒక చిన్న ప్రదేశంపై చరిత్ర చూడని దాడులకు పాల్పడుతూ ఇప్పటికే 60 వేలకు పైగా మరణాలకు కారణమైంది. ఆహార పదార్థాలను అందనీయటం లేదు. మందులను చేరనీయటం లేదు. వితరణ హస్తాలనూ విరిచేస్తోంది. వేల భవనాలను శిథిలాలుగా మార్చుతోంది. మంచినీరునూ పారనీయటం లేదు. కరెంటుకు అంతరాయాలు సృష్టిస్తోంది. పాఠశాల భవనాలను కుప్పకూల్చుతోంది. ఆసుపత్రులపైనా బాంబుల వర్షం కురిపిస్తోంది. సొరంగాలు పేలుస్తోంది. ప్రాణం నిలుపుకోటానికి అవసరమైన ప్రతిదాన్నీ పనికి రాకుండా చేస్తోంది. గాజా (గాజా స్ట్రిప్) అనేది 140 చదరపు మైళ్ల ప్రాంతం. దాని సృష్టే కృతకమైంది. 1948 నాటి యుద్ధ సమయాన అసంబద్ధ సరిహద్దులతో దాన్ని ఏర్పరచారు. ప్రాచీన నాగరికత చరిత్రలో ఘనమైన పాత్రను పోషించిన ఒక నగరాన్నీ దాని చుట్టుపక్కల ప్రాంతాన్నీ.. విశాల పూర్వ పాలస్తీనాతో సంబంధాలను తెంచి సామాజిక జీవనాడులను ఛిన్నాభిన్నం చేసిన దృశ్యమే 77 ఏళ్లుగా అక్కడ ఉంది. 28 మైళ్ల పొడవు, ఉత్తరాన 4.3 మైళ్ల వెడల్పు, దక్షిణాన 7.8 మైళ్ల వెడల్పు, మళ్లీ మధ్యలో 3.4 మైళ్లకు కుదింపు.. పశ్చిమాన మధ్యధరా సముద్రం.. ఇలా భౌగోళికంగా అసహజ సరిహద్దులను నిర్దేశించిన గాజాకు.. 1948 నుంచి విషాదాలు, వైపరీత్యాలు వెన్నాడుతూనే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన పరిమితులను అతిక్రమించి పాలస్తీనాకు కేటాయించిన (44శాతం) భూభాగంలో అధికభాగాన్ని 1948లో బలవంతంగా స్వాధీనం చేసుకోవటంతోనే ఇజ్రాయెల్ ఆక్రమణల చరిత్ర మొదలైంది. మరోవైపు గాజా ప్రాంతాన్ని ఈజిప్టు, వెస్ట్‌బ్యాంకు ప్రాంతాన్ని జోర్డాన్ ఆక్రమించటంతో పాలస్తీనా ప్రజలకు తమదంటూ స్వేచ్ఛగా మసలే భూభాగమే లేకుండా పోయింది. ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకున్న ప్రాంతాల్లో పాలస్తీనా ప్రజల్లో భయోత్పాతాన్ని కలిగించటానికి వందలాది గ్రామాలను నేలమట్టం చేశారు. ప్రజలను తరిమేసిన తర్వాత గ్రామాల అవశేషాలను లేకుండా చేశారు. చచ్చీచెడి ఎవరైనా పాలస్తీనా వ్యక్తి మమకారంతో స్వప్రాంతానికి వచ్చినా తన గ్రామం ఎక్కడుందో కనిపెట్టలేని దుస్థితికి తీసుకు వచ్చారు. ఇజ్రాయెల్ ఘాతుకాలకు భీతావహులై పారిపోయిన ప్రజలు గాజాకు చేరుకున్నారు. 1948కి ముందు గాజాలో 80 వేల మంది ప్రజలు మాత్రమే ఉండేవారు. ఇజ్రాయెల్ తరిమివేయటంతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని 2,50,000 మంది గాజాకు తరలి వచ్చారు.

## రూ. 36 వేల కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ : వరికుంటపాడులో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, మహిళాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వరికుంటపాడు మండలంలోని కాంచెరువు, తూర్పు బోయమడగల, గ్రామా లలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు.ప్రజల ఆశలకి న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంతో చర్చలు జరుపుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా "తల్లికి వందనం, సామాజిక పింఛన్లు, ఉచిత గ్యాస్, అన్నా క్యాంటీన్లు,ఉచిత ఇసుక, మెగా డీఎస్సీ,ఉచిత బస్ సేవలు" వంటి హామీలను అమలు చేసి కూటమి ప్రభుత్వం ప్రజల మద్దతును పొందిందని వెల్లడిం చారు. విద్యారంగంలో మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలతో పాటు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం విధించిన మొబైల్ యాప్ భారాన్ని ఉపాధ్యాయులపై నుండి తొలగించామని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి 9.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 5 లక్షల ఉద్యోగాల అవకా శాలు రావడం గొప్ప విజయం అన్నారు. విశాఖలో ఉక్కు పరిశ్రమ,కడపలో జిందాల్ స్టీల్ ప్రాజెక్టులు, పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుల పురోగతితో రాష్ట్రమంతా అభివృద్ధిపథంలో దూసుకుపోతుందన్నారు. చంద్రబాబుతోనే సూపర్ పాలన సాధ్యమని, రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ, ప్రతి నెల 36 వేల కోట్ల రూపాయలు వెచ్చించి, ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, సీనియర్ నాయకులు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పోక మహేష్, ఓ కన్వీనర్ పేరం సుధాకర్ రెడ్డి, ఆంద్రా బాల గురువారెడ్డి, ఆవుల అరుణమ్మ, కామేపల్లి వెంకటరత్నం, పోద మాధవరావు, గొడుగులూరి మాలకొండ రాయుడు, బూత్ ఇంచార్జ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారమే ఇంటింటికి తెలుగుదేశం లక్ష్యం

### - పెనుబల్లి గ్రామంలో 29 లక్షలతో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన - ఒన్ టీచర్ విధానంతో ప్రభుత్వ విద్యా రంగానికి పూర్వ వైభవం : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చి /కోవూరు, (రాజధాని వార్తలు):** ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సోమవారం బుచ్చి మండలంలోని పెనుబల్లి గ్రామంలో ఇంటింటింట సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓ వైపు అస్తవ్యస్తంగా వున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుకుంటూ.. మరోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటూ సుపరి పాలన అందివ్వడం సిఎం చంద్రబాబు నాయుడు మాత్రమే సాధ్యమన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి, మినగల్లు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేందుకు ఇంటింటికెళ్లిన ఆమెకు మహిళలు మంగళ హారతులు పట్టి అభిమానం చాటుకున్నారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు. పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులును పురమాయించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా 29 లక్షలతో పెనుబల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఏ సమస్య వున్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకు రావాలని ప్రజలను కోరారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. విభేదాలు విస్మరించి ఐకమత్యంగా వుంటూ గ్రామాభివృద్ధికి పాటు పడాలని ఆమె కార్యకర్తలకు హితవు పలికారు. గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని మంత్రి లోకేష్ హామి యిచ్చి వున్నారన్నారు. ఆడపడుచులా ఆదరించి తన విజయానికి కృషి చేసిన నాయకులు మరియు కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియచేసారు. పాత, కొత్త నాయకులు పరస్పర సమన్వయంతో భేషజాలు వీడి పని చేయాలని కోరారు. తాను ఎవరి పట్ల వివక్ష పాటించనని మనదంతా చంద్రబాబు నాయడు గ్రూప్ అన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వర్షాలు పడితే బురదమయంగా మారి విద్యార్థు లకు అసౌకర్యంగా మారిన పెనుబల్లి హైస్కూల్ ప్లే గ్రౌండ్ లో గ్రావెల్ తోలిస్తానని హామీ యిచ్చారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పురోగతి సాధిస్తుం దన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్‌కు ఒక టీచర్ నియామకం చేసాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు శ్రద్ధచూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, మరియు విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వయో వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 1వ తేది ఆదివారం వస్తే ఒకరోజు ముందే పెన్షన్ పంపిణి చేస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, బిజెపి నాయకులు ఎంపీటీసీ వినయ్ నారాయణ, మహేంద్ర, ఓడ పెంచలయ్య, మినగల్లు సర్పంచ్ పూజిత, స్థానిక నాయకులు రాము, కోటంరెడ్డి శిరీష, RWS అధికారులు టిడిపి బూత్ కమిటి కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు ఉన్నారు.

## సమాజ సేవకు "యంగ్ మైండ్స్" అవార్డు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండలం పెద బ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు "జాతీయ పర్యావరణ మిత్ర" అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ "యంగ్ మైండ్స్ - రేపటి కోసం" స్వచ్ఛంద సంస్థ నుంచి సేవా పురస్కారం అందున్నారు. యంగ్ మైండ్స్ - రేపటి కోసం ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా కాకినాడ యంగ్ మెన్ హ్యాపీ క్లబ్ దంటు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు చేతులు మీదగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు వాకాడ చిన్న, వెన్నపు చక్రధరరావు, తెదేపా నాయకులు యేసుదాసు తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రతీ పుట్టిన రోజున మొక్కలు నాటి పెంచడమే కాకుండా తన బంధు, మిత్రుల పుట్టిన రోజున కూడా వారిని మొక్కలు నాటేలా ప్రోత్సహించి పర్యావరణంలో మొక్కలు ఆవశ్యకతను గుర్తించేలా అవగాహన కల్పిస్తూ శ్రీ శారద రామకృష్ణ సేవాసమితి ద్వారా మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు అవార్డు గ్రహీత గంగాధర్ చెప్పారు. ఇంకా ఇప్పటి వరకు 30 సార్లకు పైగా రక్తదానం చేయడం, గత రెండు దశాబ్దాల నుంచి మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి, గ్రామంలో వైద్యశిబిరాలు, విద్యాభివృద్ధికి పలు కార్యక్రమాలు నిర్వహించుటకు గాను ఈ అవార్డును లభించినట్టు గంగాధర్ తెలిపారు.

## అమరావతి కృష్ణారెడ్డికి ఘన సన్మానం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డిని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి, బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్ నందు 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి, శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా విశాలాక్షి సాహిత్య మాసపత్రిక 16వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్న కవులకు రచయితలకు బహుమతుల ప్రధానం నిర్వహించారు. అలాగే కార్టూన్ల విభాగంలో విజేతలకు బహుమతులు ప్రధానం గావించారు.ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని టౌన్ హాలు కవులతో రచయితలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులు అమరావతి కృష్ణారెడ్డి, మండలి బుద్ధ ప్రసాద్, ఆనం వెంకటరమణారెడ్డి, కుసుమ కుమారి, ఎం.వి.రామిరెడ్డి, వివిధ రాష్ట్రాలకు చెందిన రచయితలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోసూరు రత్నం, ఈతకోట సుబ్బారావు, సుభద్ర దేవి, 25 కళా సంఘాల కన్వీనర్లు దోర్నాల హరిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ కోసమే వేమిరెడ్డి దంపతులు : ప్రశాంతి రెడ్డి

**కొడవలూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలం రామన్న పాలెం గ్రామంలో ఉన్న గిరిజన కాలనీలో కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. తెలుగు పార్టీ నాయుకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామంలోని గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రతి కుటుంబ సభ్యులను తెలుసుకుని ఏదైనా కుటుంబంలో పథకాల అమలులో అవకతవకులు ఉన్నట్లయితే వారికి తగు సూచనలు ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, స్థానిక సర్పంచ్, గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# లయన్స్ ఎలైట్ ప్రజాహిత కార్యక్రమాలు అభినందనీయం : జిల్లా కలెక్టర్

**కాకినాడ, (రాజధాని వార్తలు):** లయన్స్ ఎలైట్ ప్రజాహిత కార్యక్రమాలు అభినందనీయమని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. సోమవారం స్థానిక వివేకానంద పార్క్‌లో లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన రక్షత నీటి ప్రాజె క్టును జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించడంలో లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని కొనియాడారు. ముఖ్యంగా లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు విద్యా వైద్య కార్యక్రమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతిరోజు వందలాది మంది సంచరించే ఈ ప్రాంతంలో రక్షిత మంచినీటి ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్న ఆలోచన సత్యనారాయణకు రావడం గొప్ప విషయమని దీని ద్వారా అందరికీ ఆరోగ్యకరమైన నీటిని అందించడానికి ఎంతో వీలుంటుంది అన్నారు. రక్షిత మంచినీటి ప్రాజెక్టు ఏర్పాటు వల్ల ప్రజలకు ఎంతో మేలు చేసిన వారయ్యారని సత్యనారాయణ సేవలను కొనియాడారు. సమావేశానికి లయన్స్ జోన్ చైర్ పర్సన్ క్లబ్ పూర్వాధ్యక్షులు మైలవరపు సత్య నారాయణ అధ్యక్షత వహించారు. లయన్స్ ఎస్టేట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు రాజమండ్రి మాట్లాడుతూ ఈ మంచినీటి ప్రాజెక్టు ఎంతో విలువైనదని దీన్ని ఏర్పాటు



చేయడంలో జోన్ చైర్పర్సన్ సత్యనారాయణ అభినందనీయమని అన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాలందు ఈ తరహా వాటర్ ప్రాజెక్టున ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకర పరిస్థితులను కల్పించిన వారు అవుతామని చెప్పారు. పూర్తిస్థాయి ఆటోమేటిక్ వాటర్ ప్రాజెక్టును దేవు శేషమాంబ స్పాన్సర్ చేశారని వివరిస్తూ ఆమెను కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించి ప్రత్యేక జ్ఞాపకం అందజేశారు. రక్షిత మంచినీటి ప్రాజెక్టు దాత రూపకర్త మరియు లయన్స్ జోన్ చైర్ పర్సన్ మైలవరం సత్యనారాయణ మాట్లాడుతూ తాను అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన సమయంలో



క్లబ్ ఆధ్వర్యంలో మిత్రుల సహకారంతో వైద్య శిబిరాలతో పాటు విద్య అవగాహన సదస్సులను కూడా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ మంచినీటి ప్రాజెక్టు తన డ్రీమ్ ప్రాజెక్టుగా ప్రస్తావిస్తూ దీని ద్వారా వేలాది మందికి స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఎంతో వీలుంటుందని అన్నారు. ఈ నీటి ప్రాజెక్టు ఏర్పాట్లు సంబంధిత అధికారులు అందిం చిన సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు. లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు కందాలం రవీంద్రనాథ్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలం పైగా లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాక క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని చెప్పారు. క్లబ్బు వ్యవస్థాపకులు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు స్వీయ పర్యవేక్షణలో అద్భుతమైన ప్రగతిని సాధించడమే కాక లయన్స్ డిస్ట్రిక్ట్‌లో ప్రత్యేక స్థానంలో నిలిచిందని కందాలం రవి అన్నారు. విజన్ కలిగిన నాయకుడు విశ్వేశ్వరరావు అని రవి ప్రస్తావిస్తూ క్లబ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ముంజలూరి విశ్వేశ్వరరావు, పి డి జి బాదం బాలకృష్ణ లింగమల కృష్ణమూర్తి లైన్స్ డిస్ట్రిక్ట్ ప్రధమ వైస్ ప్రెసిడెంట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్ కామర్స్ అధ్యక్షులు గ్రంధి బాబ్జి కార్యదర్శి వడ్డాది ఆదిత్య, కోశాధికారి నేదునూరి రామలిం గేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు రాఘవరావు, రామసాగర్, సంయుక్త కార్యదర్శి టీవీ సత్యనారాయణ, కటకం శ్రీనివాస్, కెప్టెన్ అజ్జరపు మల్లికార్జునరావు, మండలీక వెంకట శాస్త్రి, నల్లమిల్లి సత్తిరెడ్డి, సుబ్రహ్మణ్యం, రంగాభట్ల శ్రీనివాసరావు, క్లబ్ సంయుక్త కార్యదర్శి టి వి సత్యనారాయణ ఆర్ పి ఆర్ విఠల్, చల్లా శ్రీనివాస్ నిరంజన్ కెప్టెన్ మల్లికార్జున్‌రావు చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం రవి కుమార్ చార్మినార్ నల్లమిల్లి సత్తిరెడ్డితో పాటు వివేకానంద వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సిరి శ్రీనివాస్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# ౯౦ రోటరీ క్లబ్బుల జిల్లా చైర్మన్‌గా బుద్ధ రమణజీ నియామకం



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** రోటరీ జిల్లా 3020 అనగా విజయవాడ నుండి శ్రీకాకుళం వరకు ఉన్న 90 రోటరీ క్లబ్బుల జిల్లా చైర్మన్గా బుద్ధ రమణజీని మంగళవారం నియమించారు. క్లబ్బుల అనుసంధానం చేస్తూ ఒక జిల్లాగా రోటరీ ఇంటర్నేషనల్ గుర్తింపు పొందింది. అయితే ప్రతి జిల్లాలో జిల్లా గవర్నర్ కొంత మంది రొటేరియన్లను జిల్లా చైర్మన్గా నియమించి ఒక్కొక్క శాఖను ఒక్కొక్కరికి బాధ్యతలు అప్పగించి రోటరీ కార్యక్రమాలు జిల్లా అంతా వ్యాపించడానికి నియమిస్తారు ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా కోడ్ (3020) జిల్లా గవర్నర్ అయినటువంటి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అనకాపల్లి రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు బుద్ధ రమణాజీని...వ్యాధులు ప్రజలకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధులు ఏ విధంగా నిర్మూలించాలి...అనే దానిపై జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు చేయటానికి అన్ని క్లబ్బులు చేత కార్యక్రమాలు చేయించడానికి అన్ని క్లబ్బుల ప్రెసిడెంట్.. సెక్రటరీ మరియు ప్రతి క్లబ్ చేత రోటరీ ఆదేశాల ప్రకారం వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు నిర్వహించడం...బుద్ధ రమణాజీ బాధ్యతగా జిల్లా గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి నియమించడం జరిగింది. నియమించినందుకు జిల్లా గవర్నర్ గారికి జిల్లా కార్యదర్శి అనకాపల్లి రోటి క్లబ్ సభ్యులకి కృతజ్ఞతలు తెలుపుతూ తెలియజేయడం జరిగింది.

# ఉద్రిక్త వాతావరణ నడుమ తిరువూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





**తిరువూరు, (రాజధాని వార్తలు):** తిరువూరు మున్సిపల్ చైర్‌పర్సన్ కె.నిర్మల అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం. అజెండాలో పొందు పరిచిన 30 అంశాలు టేబుల్ పైకి వచ్చాయి. పట్టణ అభివృద్ధి కొరకు మంజూరైన 2న్నర కోట్లు నిధులు.

ఏకపక్షంగా కొన్ని వార్డులకు మాత్రమే కేటాయించడం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన 7వ వార్డ్ కౌన్సిలర్ పరసా శ్రీనివాసరావు. టీడీపీ, వైసీపీ కౌన్సిలర్‌ల వాదోపవాదనల నడుమ కొనసాగిన మున్సిపల్ సమావేశం. తిరువూరులో ఉన్న 20 వార్డ్‌లను ఒకే విధంగా చూడాలన్న వైసీపీ కౌన్సిలర్‌లు. కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలకపోగు నిర్మలపై ప్రతిపక్ష కౌన్సిలర్లు చూపిన వైఖరి సభ్యసమాజం తల దించుకునేలాగా వుంది. ప్రజాస్వా మ్యంలో ప్రతిపక్షం వ్యతిరేకతను వ్యక్తపరచడం సహజం అయినా, అది సౌమ్యంగా ఆమోదయోగ్యమైన రీతిలో జరగాలి. మహిళా నాయకురాలిని నిర్భంధించటం, అసభ్యంగా ప్రవర్తించటం దారుణ మైన సంఘటనగా టీడీపీ కౌన్సిలర్‌లు అసహనం వ్యక్తం చేశారు.

# 84వ వార్డు నెయ్యిల వీధిలో తొలి అడుగు : బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు అభిప్రాయం తెలుసుకోవడానికి ఈరోజు ఉదయం 84వ వార్డులో నెయ్యిలు వీధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు రేబాక ఈశ్వర అప్పారావు శ్రీకాకుళం గణపతి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతున్న తీరు అడిగి తెలుసుకున్నారని, పెన్షన్ ఒకటో తేదీని అందుతుందా లేదా, ఉచిత సిలిండర్ పథకం, తల్లికి వందనం సక్రమంగా అమలవుతున్నాయా లేదా అడిగిన విషయంపై ప్రజలు స్పష్టమైన ఇచ్చారని, ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం చెప్పిన ప్రకారం అందిస్తున్నారని తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ప్రచారంలో పాల్గొంటున్నారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రేబాక లోవరాజు చింతపల్లి నరసింహమూర్తి బోడి వెంకట్రావు పిళ్ళా తారకేష్ బత్తుల శ్రీనివాసరావు కాండ్రేగుల జగదీష్ మల్ల గణేష్ పెంటకోట శివరాం బర్నికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాండ్రేగుల శ్రీరామ్ జన్మదిన వేడుకలు





**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న అందరివాడు, సమాజ సేవకులు, సాంస్కృతిక కార్యక్రమాలకి సహాయ సహకారాలు అందిస్తూ, అనకాపల్లి చరిత్రలోనే కనీవిని ఎరగని రీతిలో అతిపెద్ద కార్యక్రమాలు శ్రీ నూకాంబిక అమ్మవారి నెల పండుగ మహోత్సవంలో సనాతన క్షేత్రం మరియు సౌత్ ఇండియా కరాటే పోటీలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి మా అన్నయ్య కాండ్రేగుల శ్రీరామ్ జన్మదిన వేడుకలు స్థానిక గాంధీ నగరం బీసీ హాస్టల్, డిఎన్టి హాస్టల్, సుభాష్ చంద్రబోస్ హాస్టల్, ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు, కాపీ రైటింగ్ బుక్స్‌తో పాటు పెన్నులు, బిస్కెట్స్ ప్యాకెట్, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు చింతా లక్ష్మణరావు, బంగారం, కుంచా చిన్ను, ఉమా మహేష్, దొక్కరి మోహన్, జోరిగల శ్రీనివాస్, వెంకటేష్, మరియు హాస్టల్ వార్డెన్లు శ్రీనివాస్, రామయ్య, మరియు అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఎం అగ్రనేత అచ్యుతానందన్‌కి ఘన నివాళి





**మైలవరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ సిపిఐ(ఎం) నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (102) సోమవారం మధ్యాహ్నం కన్నుమూశారు. మైలవరం సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఉదయం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు కోర్టు పాల్గొని మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల జీవించే వారిలో అరుదుగా ఈయన ఒకరు , గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో తిరువనంతపురంలోని ఎస్.యు.టి ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు వైద్యులు తెలిపారు. వి.ఎస్.అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006-11 మధ్యకాలంలో ఆయన కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించారు. సిపిఎం వ్యవస్థాపకుల్లో ఒకరు, అనేక సంఘాలు నిర్మించారు. అనేక పోరాటాలు చేశారు. పేద కుటుంబంలో జన్మించి పోరాటయోదుడుగా మరణించాడు. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న, శ్రమ జీవుల హక్కుల కోసం పోరాడిన, యోధుడు. కుల వివక్షత అంటరానితనంకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి, పెత్తందారులు భూస్వాములకు వ్యతిరేకంగా, వ్యవసాయ కూలి మహిళ, ఐక్యం చేసి జాకెట్ హక్కు కోసం పోరాడే సాధించినవారు. పదవులు కాదు, ప్రజలు శ్రమజీవుల ముఖ్యమని, భావించిన నాయకుడు. నీతి, నిజాయితీగా సోషలిస్టు లక్ష్యం కోసం పని చేశారు. నేటి తరానికి ఆదర్శనీయులు. 1980 నుండి 1991 వరకు సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీకి రెగ్యులర్ ఆహ్వానితులుగా ఉన్నారు. ఈయన లేని లోటు, కార్మిక కర్షక కష్టజీవులుకు తీరని లోటు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మైలవరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి రావుల సుబ్బారావు, కోటా సురేష్, ప్రసాద్, శ్రీనివాసరావు ముఠా, కార్మికులు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ విజేత కుందేటి వెంకటేశ్వరావును సన్మానించి అవార్డ్, సర్టిఫికెట్ అందచేసిన కొలికపూడి



**తిరువూరు, (రాజధాని వార్తలు):** తిరువూరు నియోజకవర్గం పుట్రేల గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ విజేత కుందేటి వెంకటేశ్వరావును సన్మానించి అవార్డ్ మరియు సర్టిఫికెట్ అందచేసిన గౌరవ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు. ప్రపంచంలో పేరు గాంచిన ఇమేజ్ కొలీగ్ సొసైటీ యుఎస్ఏ సంస్థ ప్రతీ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా వివిధ అంశాలపై ప్రతిభ చూపిన ఫోటోగ్రాఫర్‌లకు పురస్కారాలు అందజేస్తుంది. ఈ ఏడాది మార్చి నెలలో ఒరిస్సాలోని అతిమారుమూల కొండకోనల్లో నివశించే బోండ గిరిజనుల జీవనశైలిపై 12 ఛాయలతో కూడిన పోర్ట్ఫోలియో పంపగా న్యాయనిర్ణేతలు ముగ్ధులై తిరువూరు నియోజకవర్గంకు చెందిన కెవి అసోసియేట్ షిప్ అనే హానరును ఎంపిక చేసింది. ఈ మేరకు ఆ సంస్థ చైర్మెన్ టో నీలీ బుధవారం ఈ మెయిల్ ద్వారా సర్టిఫికెట్ను పంపారు. 15 దశలలో మారు మూల ప్రాంతంలోని గిరిజనులపై తీసిన ఛాయాచిత్రాలు ఆకట్టుకున్నాయని కొనియాడారు. అవార్డ్ అందించిన అనంతరం కెవి మాట్లాడుతూ ఈ బోండ గిరిజనులపై దృష్టి పెట్టి వారిపై ఫోటోలు తీసేందుకు ఒరిస్సాలోని మల్కనగిరి కోరాపుట్ ఏరియాల్లో కొండలపై నివాసం ఉండే వారిని ఎంపికచేసుకుని ప్రాజెక్ట్ పూర్తి చేసినట్లు వివరించారు. ఫోటోగ్రఫీలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు.

# పి.జి.ఆర్.ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ఆనంద్

## - ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంకు మొత్తం 249 ఫిర్యాదులు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే విషయంలో కొన్ని శాఖలు వెనకంజ లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు, డిపిఓ శ్రీధర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ,ఎడ్యుకేషన్, పోలీస్, గనుల శాఖ, డిజేబుల్ వెల్ఫేర్, దేవాదాయ శాఖ వంటి శాఖలు ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో వెనుకంజలో ఉన్నాయని బియాండ్ ఎస్.ఎల్.ఏ పోకుండా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ప్రతి శాఖ కూడా ప్రజా ఫిర్యాదులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ఆడిట్ నిర్వహించుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 249 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి-103,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించి -16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-16, పంచాయతీరాజ్-16, స్కూల్ ఎడ్యుకేషన్-15, మరియు పోలీస్ శాఖకు సంబంధించి-11 మిగతావి ఉన్నాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేసి త్వరితగతిని పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.

# చిన్న సినిమాలను ఆదరించండి

## - 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్థానిక దర్గా మిట్ట రైన్ స్వేర్ థియేటర్ నందు ఈనెల 18వ తేదీ విడుదలైన వీడే మన వారసుడు దిగ్విజయంగా మూడవ రోజు ప్రదర్శిస్తున్న సందర్భంగా చిత్రతారాగణం సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత, దర్శకుడు, హీరో రమేష్ ఉప్పు, హీరోయిన్ లావణ్య, మరో హీరోయిన్ శార్వాణి, చిత్రంలో నటించిన నటీనటులు సాంకేతిక సిబ్బంది పాల్గొని 25 కళా సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.

ఈ కార్యక్రమంలో 25 కళా సంఘాల కన్వీనర్లు అమీర్జాన్, భాస్కర్, దోర్నాల హరిబాబు, నెల్లూరు నగరానికి చెందిన నెల్లూరు సినిమా అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె కోటయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**దర్శి, (రాజధాని వార్తలు):** కురిచేడు మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పల్లే ఇశ్రాయేల్ తండ్రి పల్లే కోటయ్యకి నివాళులు అర్పించిన దొనకొండ మాజీ ఎంపీపీ నూనే విజయకుమారి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు కేశనపల్లి మోషే దర్శి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గూడూరి యోగేశ్వరరావు దొనకొండ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు యగ్గోని చిన్నయ్య దొనకొండ లైవ్ స్టాక్ అధ్యక్షులు పల్లే మణీందర్ దేవ్ తెలుగు యువత ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు నూనే డేవిడ్ సన్ మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు.





# మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** నియోజకవర్గం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గూడూరుకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ.

# అమ్మవారికి ఆషాడ మాస సారె : ప్రత్యేక అతిథి సోమిరెడ్డి కోడలు శృతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** శ్రీ భ్రమరాంబిక సేవా సమితి నెల్లూరు సేవా బృందం ఆధ్వర్యంలో సోమవారం నాడు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పించారు. ప్రత్యేక అతిథిగా సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి విచ్చేసి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు కోలాటాలు, మేళతాళాలతో ఊరేగింపుగా విచ్చేసి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఆషాడం సారె సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూల అలంకరణ చేసి శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల, నెల్లూరు, ఒంగోలు, కావలి, టంగుటూరు, సూళ్లూరుపేట తదితర ప్రాంతాల నుండి సుమారు 500 మంది సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

దేవస్థాన కార్యనిర్వహణ అధికారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీవార్ల దర్శన క్యూలైన్ ఏర్పాట్లు ఉచిత ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# రూ. 48 లక్షల వ్యయంతో నూతన బ్రిడ్జిని ప్రారంభించిన కలెక్టర్ ఎమ్మెల్యే కురుగొండ్ల టీవీఎస్ చైర్మన్



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** మండలం మొగళగుంట గ్రామం ఎస్టి కాలనీలో శ్రీనివాస సేవా సంస్థ దాతృత్వంతో రూ 40 లక్షల వ్యయం నిధులు నూతన బ్రిడ్జిని ప్రారంభించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే రామకృష్ణ టీవీఎస్ చైర్మన్ స్వర్ణ సింగ్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ శ్రీ శ్రీనివాస సేవా ట్రస్ట్ సహకారంతో మండలం పరిధిలోని 19 గ్రామాలు వారు దత్తత తీసుకుని మౌలిక వసతులు త్రాగునీరు, బడి గుడి గిరిజన ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు కల్పిస్తున్నందుకు జిల్లా యంత్రాగం ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల రూరల్ మొగలగుంట ఎస్టీ కాలనీలో రహదారి నూతన బ్రిడ్జి 48 లక్షలు పనులు పూర్తి చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తితో ఐదు గ్రామాలకు రహదారి సదుపాయం కలిగిందని గ్రామ ప్రజలు వ్యక్తం చేశారు. వారు సంతోషానికి ఆనందానికి సంతృప్తి కలిగారు. ఈ గిరిజన వాడలోని బడి సమస్య, త్రాగునీరు సమస్య, అంగన్వాడి స్కూలు, రోడ్లు నిర్మాణం కల్పించాలని నా దృష్టికి వచ్చారు సమస్యలు ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తా అన్ని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని మొగలగుంట గ్రామపంచాయతీ లోని ఐదు గ్రామాలకు ప్రాంతంలో త్రాగునీరు, పాఠశాల భవనాలు రోడ్లు దుస్థితి, పరిస్థితి పరిశీలించారు వెంటనే ప్రభుత్వాధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ తన విధులు నుండి ఈ గ్రామాలకు రోడ్డు వసతి ఐదు నెలలు పూర్తి చేస్తారని ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ చైర్మన్ స్వర్ణ సింగ్, మండల ఎంపీపీ తనూజ, టీవీఎస్ ఫీల్డ్ డైరెక్టర్ జయసింగ్, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తాసిల్దార్ నరసింహారావు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. మరొకరికి పునర్జన్మ ఇవ్వండి

## - టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రక్తదానం ప్రాణదానంతో సమానమని నిండు ప్రాణాలను కాపాడేందుకు రక్తదాన శిబిరాలు దోహదపడతాయని, యువత ఇటువంటి రక్తదాన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణ విద్యాసంస్థల జీఎం, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. వీబీఆర్, ప్రవీణ్ శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు యభాస్కరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు కొండా ప్రవీణ్ శంకర్ సహకారంతో నగరంలోని స్థానిక పప్పుల వీధి నందు గల వైవీఎం హైస్కూల్లో ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేమిరెడ్డి విజయభాస్కరరెడ్డి హాజరై రక్తదాతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రెడ్ క్రాస్‌లో రక్త నిల్వల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.

అలాగే కొండా ప్రవీణ్ శంకర్ తన సొంత నిధులతో డివిజన్ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి దంత, కంటి పరీక్షలను నిర్వహించి వారికి అవసరమైన మందులు అం దించే మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి వెంకటేశ్వర్లు, డివిజన్ కో క్లస్టర్ అన్నపూర్ణ, యూనిట్ ఇన్చార్జ్మకృష్ణ డివిజన్ నాయ కులు మోహిత్, సుధాకర్, శశికుమార్, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, స్థానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు నారాయణ వైద్య కళాశాల హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

# పి 4 గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలి : కలెక్టర్ ఓ.ఆనంద్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో పి-4 గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో పి-4లో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శిల ఎంపికపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా సీఎం పి-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, జిల్లాస్థాయి అధికారులందరూ తమ శాఖల పరిధిలో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఒక షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో పి-4 గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. పేదరికంలో ఉన్న బంగారు కుటుంబాలను గుర్తించడం, ఆర్థికంగా స్థిరపడిన మార్గదర్శిలను ఎంపిక చేసేందుకు గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బంగారు కుటుంబాలను ఎంపికచేసి మార్గదర్శిలు దత్తత తీసుకునేలా కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమ ఉద్దేశాన్ని తమ శాఖల పరిధిలోని కిందిస్థాయి సిబ్బంది ద్వారా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పీ సిఇవో మోహన్‌రాజు, సిపివో నరసింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డ్వామా పీడీ గంగాభవాని, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, ఉద్యాన వనశాఖాధికారి సుబ్బారెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుజాత, డిటిసి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మనుబోలులో గ్రామసభ



**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు పంచాయతీలోని నిరుపేద కుటుంబాలను పి ఫోర్ సర్వే ద్వారా గుర్తించి బంగారు కుటుంబాలుగా మారుస్తామని పంచాయతీ కార్యదర్శి గరుడయ్య అన్నారు. మనుబోలు పంచాయతీ కార్యాలయంలో సోమవారం పి4 పై పంచాయతీ సర్పంచ్ కంచి పద్మమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వీరంపల్లిలో ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నారని ఆయన ఆదర్శంగా తీసుకొని మనుబోలులో నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకుంటామన్నారు. నిరుపేదల పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మనుబోలు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచి పద్మమ్మ ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ఎంపీటీసీ దువ్వూరు రాజేశ్వరి పంచాయతీ కార్యదర్శిలు గరుడయ్య శ్రావణి వార్డు నెంబర్లు ఏలూరు భాస్కర్ రెడ్డి నాయకులు చే రెడ్డి పద్మనాభ రెడ్డి సాని వెంకటరమణయ్య దుగ్గన వేణు గోపాల్ యాదవ్, పుట్ట మస్తాన్ బండి కట్టు రవి, జాకీర్ మహేష్ ఉదయ్ సచివాలయం సిబ్బంది శ్రీహరి సుమన, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు ఏఎఫ్‌ఆర్‌ఎస్ రద్దు చెయ్యండి

## - కోవూరులో కదం తొక్కిన అంగన్ వాడీ కార్యకర్తలు




**కోవూరు, (రాజధాని వార్తలు):** అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఎఫ్ ఆర్ ఎస్ రద్దు చెయ్యాలని రాష్ట్ర వ్యాపతంగా సోమవారం జరిగిన సమ్మెలో భాగంగా కోవూరులో అంగన్ వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించడం జరిగింది. ఈసందర్బంగా యూనియన్ లీడర్ సుజాత మాట్లాడుతూ, పని భారం పెంచి జీతాలు పెంచకుండా శ్రమను అధికంగా చేస్తున్న అంగన్ వాడీ వర్కర్స్ కు జీతాలు వెంటనే పెంచి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేసారు. అదేవిదంగా, అందరి కన్నా పని బారాన్ని మోస్తూ ఉన్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కు కనికరం లేదని అన్నారు. కోవూరు ఐసీడిఎస్ పరిదిలో వారంతా అంగన్‌వాడీలు ఒక రోజు పాటు సమ్మె చేసారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొని అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. కొడవలూరు, విడవలూరు, కోవూరు, తదితరులు మండలంలోని అందరూ సమ్మెలో పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రం రెండోది ఏర్పాటు చేయాలి : ఆరి శంకరయ్య



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య వెంకటగిరి మున్సిపాలిటి సుధర్శన్ నగర్ సచివాలయంలో–8 ప్రజా విజ్ఞప్తుల రోజు జరగడం జరిగినది. ఇందులో బాగంగా 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య ప్రజల దగ్గర నుండి అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది. ఆరి శంకరయ్య తాసిల్దార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. 13వ వార్డులోని ఆనందపురం రైసుమిల్లు పక్కన రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతూన్నాయి, ఆర్. & బి శాఖ వారు వెంటనే రోడ్డు బాగుచేసి ప్రమాదాలు జరగకుండ చూడవలేను. 16వ వార్డులోని ఎం.డి.ఓ ఆఫీస్ దగ్గర గల భవిత డిసేబుల్ పిల్లల స్కూల్‌లో సరైన సౌకర్యాలు మరియు మంచి ఆహారం అందించవలసినదిగా కోరుతున్నాను. మెంకటగిరి మున్సిపాలిటీలో సుమారు 60 వేల మంది జనాభా కలరు, అయితే ఆధార్ నమోదు కేంద్రం మాత్రం ఒక్కటే ఉంది. కనుక వెంకటగిరి మున్సిపాలిటీ ఆఫీసులో ఒక శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలి అని వెంకటగిరి మున్సిపల్ ఛైర్పర్సన్‌ని, మున్సిపల్ కమిషనర్‌ని కోరుతున్నారు.

# నరసింహ కండ్రిగ గిరిజన కాలనీ నందు పర్యటించిన బొబ్బేపల్లి

**మనుబోలు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని పొదలకూరు మండలంలో పేద గిరిజన కాలనీ నందు పర్యటిచ్చి పలు గిరిజనుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పొదలకూరు మండలం ప్రస్తుత జైల్లో ఉన్న మాజీ సర్వేపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సొంత మండలంలో కనీసం అర్హత కలిగినటువంటి పేద గిరిజనులను కూడా ఆదుకున్నటువంటి పరిస్థితి లేదు కానీ కోట్ల రూపాయల అవినీతి మాత్రం చేసి దోచుకొని పెద్దపెద్ద భవనాలు కట్టుకొని ఆ భవనాల్లో కూడా లేకుండా చేసిన అవినీతికి శిక్ష అనుభవిస్తూ జైలు జీవితాన్ని గడుపుతున్నారంటే కలియుగంలో ఎవరు చేసిన పాపం వారు అనుభవించాల్సిందే తప్పదు నేడుకోటమిలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తగా నరసింహ కండ్రిగ నగిరిజన కాలనీలో సందర్శించాం వాళ్ళు కొన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నాము. వాళ్ళు మురుగు నీరు పోయే కలవ కూడా నీళ్ళు పోక ఆగిపోయి దోమల వల్ల జబ్బులు వస్తున్నాయి అనేటువంటి విషయాన్ని కూడా తెలియజేశారు త్వరితగతిన ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పి వాళ్లకు హామీ ఇవ్వడం జరిగింది. ఇదే విధంగా జనసేన పార్టీ కూటమిలో భాగంగా మేము పేదలకి గిరిజనులకి అండగా ఉంటామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి, సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ రేంజ్ పరిధిలో మావోయిస్టుల ప్రభావం సన్నగిల్లింది

## - గంజాయి అక్రమ సాగు, రవాణాపై ఉక్కుపాదం - గిరిజనులను అడ్డుపెట్టుకొని గంజాయి సాగు చేసే పెట్టుబడిదారులపై బలమైన కేసులు - క్రైమ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన డి ఐ జి గోపీనాథ్ జెట్టి



**విశాఖ, (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్ర జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం దాదాపుగా సన్నగిల్లిందని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. గడిచిన ఐదేళ్లతో పోల్చి చూస్తే ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. గిరిజనుల సహకారంతో దట్టమైన ఏజెన్సీ ప్రాంతాల్లో జరుగుతున్న గంజాయి సాగు, అక్రమ రవాణాను గణనీయంగా అరికట్టామని గోపీనాథ్ స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ఉదయం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దాడి రవికుమార్, సతీష్ కుమార్ తమ బృందంతో కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ మీడియా, పోలీసు వ్యవస్థలు రెండు సమాంతరంగా, సమన్వయంతో పనిచేయడం వలన సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. నూతనంగా ఎన్నికైన విశాఖపట్నం క్రైమ్ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్య వర్గ సభ్యులను డిఐజి అభినందించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు దాడి రవికుమార్ అసోసియేషన్ కార్యకలాపాలు గురించి డీఐజీకి వివరించారు. గత కొన్నేళ్లుగా నగరంలోని క్రైమ్ రిపోర్టర్‌లు పోలీసు శాఖతో కలిసి ఎంతో నిబద్ధతతో, సమన్వయంతో పని చేస్తున్న విషయాన్ని డిఐజికి వివరించారు. మున్ముందు కూడా క్రైమ్ రిపోర్టర్లు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పోలీసులు చేపడుతున్న విధుల్లో భాగస్వాములు అవుతామని, తమ వంతు బాధ్యతగా సహకారాన్ని అందిస్తామని అన్నారు. గంజాయి నిర్మూలనకు సమాజాన్ని చైతన్యం చేసే అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్.బానోజీ, కోశాధికారి పొట్నూరు వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, ఉపాధ్యక్షుడు జె.శేష గిరి, సంయుక్త కార్యదర్శి ఏ. నరేష్, కార్యవర్గ సభ్యులు చినబాబు, భాగ్యరాజ్, శ్రీనివాసరావు తదితరులు డిఐజిని కలిసిన వారిలో ఉన్నారు.

# సింహపురి వైద్య సేవా సమితి గిరిజనులకు కొండత అండ : కోవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, (రాజధాని వార్తలు):** సింహపురి వైద్యసేవా సమితి ద్వారా అన్ని రకాల సేవలను అందించినందు వల్ల గిరిజన కుటుంబాలకు కొంత ఊరట లభించించదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సోమవారం పడుగు పాడు చంద్ర మౌళి నగర్ గిరిజన కాలనీలో గిరిజనులుకు ఉచిత ఆరోగ్య కార్డులను అమె చేతులు మీదుగా అందించారు. పది పడకల ఆసుపత్రి ద్వార గిరిజన కుటుంబాలకు ఆరోగ్య గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం విజయవంతముగా పంపిణీ చేసారు.గిరిజనులకు అండగా 58బాల సంస్కరణలు కేంద్రాలను ఏర్పాటు చెయ్యడం హర్ష నీయమని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర స్థాయిలో గిరిజన కొరకు తోలుతగా కోవూరు నియోజకవర్గంలో ఆధార్ కేంద్రాలను గిరిజనలు కొరకు ఏర్పాటు చేసి విజయవంతం చేశామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎల్ల వేళలా గిరిజనులుకు అండగా ఉంటామని అన్నారు. కంటి ఆపరేషన్‌ల కొరకు వి పి ఆర్ నేత్ర ను ఎంపీ ప్రభాకర్ రెడ్డి త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జయ భారత్ ఆసుపత్రి సౌజన్య ముతో చేస్తున్న సేవలు ఎనలేనిదని ఎమ్మెల్యే ప్రశంస సించించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు అండతో గిరిజనులకుసింహపూరి సేవా సమితి ద్వారా 10పడకల ఆసుపత్రి ని, గర్భిణీ మహిళలుకు ఉచిత వైద్యం ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర టీడీపీ సీనియర్ నేత టీడీపీ అధ్యక్షులు, వక్ఫ్ బోర్డు చైర్మెన్ అబ్దుల్ అజీస్ అన్నారు. తనకు ఇలాంటి కార్యక్రమంకు రమ్మని పిలిచినఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహపురి సేవా సమితి సభ్యులు,జి ఎం గురుప్రసాద్, సిబ్బంది, ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి టీడీపీకోవూరు మండలం అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, జెట్టి మదన్ రెడ్డి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ చెంబేటి పెంచలయ్య దారపునేని శ్రీనివాసులు నాయుడు పడుగుపాడు గ్రామ అధ్యక్షుడు బత్తల రమేష్ పడుగు పాడు గ్రామ ప్రధాన కార్యదర్శి పఠాన్ నజీర్ భాషా, పామంజి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ అదెయ్య కొమరి ఆది నారాయణం కోవూరు మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ మసూద్ సీనియర్ తెలుగుదేశం నాయకులు నాసిర్ మైనార్టీ నాయకులు షఫీ విన్న కోట రాఖీ షేక్ రఫీ, గునిశా వలి దర్గా చైర్మన్ మొహమ్మద్ మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి మనోహర్, పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, సుబ్బా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన కొండయ్యవలస సచివాలయం కార్యదర్శులకు ఘనంగా వీడ్కోలు పలికిన టిడిపి నాయకులు



**విశాఖ, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి సి డబ్ల్యూ సిలో కొండయ్యవలస సచివాలయంలో వివిధ శాఖల 7గురు కార్యదర్శులు ఎం పరమేశ్వరరావు, కే రాంబాబు, జె రామ సుధాకర్, టీ భార్గవ్, జి వరలక్ష్మి, ఎం జయలక్ష్మి, కే లావణ్యలను కొండయ్యవలస తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ సచివాలయం కార్యదర్శుల ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో విశిష్ట సేవలను కొనియాడారు. వీరు 5 సంవత్సరాలలో సమిష్టిగా కొవిడ్, భారీ తుఫాన్‌లో, పెన్షన్ పంపిణీలో, నూతన ఓటర్స్‌ను చేర్చడంలో, స్వచ్ఛ సర్వేక్షణ పరిశుభ్రతలో, పిల్లలకు ఇంజక్షన్స్ సీజనల్గా వేయడంలో విశిష్ట సేవలు అందించరని అన్నారు. కొండయ్యవలస సచివాలయం అడ్మిన్ మళ్ళ కోమల మాట్లాడుతూ బదిలీ అయిన సచివాలయం కార్యదర్శులు ప్రజలతో సమన్వయంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మెరుగైన సేవలు అందించారు అని అన్నారు. బదిలీ అయినా సచివాలయం కార్యదర్శులు మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ఏర్పడి నుండి ఈ ప్రాంతంలో మా విధి నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలకు మా అధికారులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జీవీఎంసీ 85 వార్డ్ తెలుగు యువత అధ్యక్షులు బందారు చందు రమేష్ సభ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండయ్య వలస టిడిపి నాయకులు డొక్కా రమేష్, వడ్డాది శ్రీనివాసరావు, పలక అచ్యుత్, శానిటరీ సూపర్వైజర్ చిత్త నాగమణి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ముకు కూటమి ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరిస్తుంది : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి,(రాజధాని వార్తలు):** సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమంలో భాగంగా దర్శి మండలం, తూర్పు వీరాయపాలెం గ్రామంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు.



# శాకాంబరి అలంకారంతో భక్తులకు దర్శనం

## - దేవస్థానం అధ్యక్షులు తన్నీరు మస్తాన్ రావు, సెక్రటరీ సోమిశెట్టి వెంకటరత్నం




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ శ్రీ సీతారామ స్వామి మందిరంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి శాకాంబరి అలంకారం తో భక్తులకు దర్శనమిచ్చారు వైఖానస ఆగమ యోక్తంగా అమ్మవారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు సీతమ్మ సేన భక్తులు ఉదయం నుంచి వాళ్ల చేతుల మీదుగా అమ్మవారిని అలంకరించడం జరిగింది. వర్షాన్ని లెక్కచేయకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు తన్నీరు మస్తాన్ రావు. సెక్రటరీ సోమిశెట్టి వెంకటరత్నం. ట్రెజరర్ కొప్పవరపు శివప్రసాద్. గౌరవ అధ్యక్షులు తాతా వెంకట కిషోర్. త్యాగరాజ కళ్యాణమండపం అధ్యక్షులు అమరా మోహన్ రావు. గౌరవ అధ్యక్షులు ఎంపీ ఆంజనేయులు. నంబర్ స్వామి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్కు 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699




# ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడంలో తాత్సారం తగదు

**- పొజిషన్ ఐడీలపై అధికారుల జాప్యం**

**అన్యాయం : ఎస్.జి.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.చంద్రరావు**

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** కొద్దికాలం క్రితం బదిలీ అయిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడి నెపంతో జీతాలను ఆపడం శోచనీయమని, బదిలీలు జరిగి నెల రోజులు దాటినప్పటికీ పొజిషన్ ఐడీలపై అధికారుల జాప్యం చాలా అన్యాయం అని ఎస్ జి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. చంద్రరావు స్థానిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు. దీనివలన ఉపాధ్యాయులకు జూన్, జూలై నెల జీతాలు అందని పరిస్థితి దాపురించింది అని, అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించని పక్షంలో తీవ్ర నిరసనను ఎదుర్కొనవలసి వస్తుందని ఆయన అన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, (రాజధాని వార్తలు):** ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని కాంచేరువు గ్రామంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ కార్యకర్త గొట్టి గుండాల శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన పెద్ద కర్మ సందర్భంగా శ్రీనివాసులు చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచించారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, క్లస్టర్ ఇంచార్జి పోక మహేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధుసూదన్ రావు,పొద మాధవరావు, గుంటుపల్లి నాగభూషణం, గ్రామ పార్టీ నాయకులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# భూసేకరణ పెండింగ్ అంశాలపై త్వరితగతిన చర్యలు చేపట్టాలి

**అమలాపురం, (రాజధాని వార్తలు):** కోటిపల్లి –నరసాపురం రైల్వే లైన్ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న అడ్డంకులతో పాటు వివిధ అంశాలను త్వరిత గతిన పూర్తిచేసి సేకరించిన భూములను రైల్వే శాఖకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో రైల్వే అధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, ఆర్డీవోలు కే మాధవి, పి శ్రీకర్, రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి భూసేకరణ పెండింగ్ అంశాలపై సమీక్షించారు. అలాగే వివిధ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇటీవల కోర్టు వెలువ రించిన తీర్పు ప్రకారంపాత, కొత్త అలైన్మెంట్ ప్రకారం రెవెన్యూ, రైల్వే అధికారులు జాయింట్ సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భట్నవిల్లి నుండి గుడిమెళ్ళంక వరకు ఈ జాయింట్ సర్వేను త్వరితగతిన నిర్వహించి నివేదికను సమర్పించాలన్నారు. అదేవిధంగా భూసేకరణకు మ్యాపులు విలేజ్ స్కెచ్‌లను ఆయన




పరిశీలించి కేసుల ఉపసంహరణ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. భూముల నష్టపరిహారాలకు సంబంధించి మార్కెట్ విలువల ప్రకారం బడ్జెట్ రిక్వైర్మెంట్‌కు అంచనాల రూపొందించి సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే జూనియర్ ఇంజనీర్ పి రాహుల్, భూసేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ ఏసుబాబు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటి ప్రచారం"





**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలానికి చెందిన వేములవాడ గ్రామంలో సోమవారం "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటి ప్రచారం" కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కోకో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ ఇంటింటి ప్రచారం ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, ప్రజలకు అందుబాటులో పాలన ఉండాలన్నదే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబానికి వెళ్తూ సంక్షేమ పథకాల గురించి సమాచారం ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలన్నదే తమ ఆశయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, కంజు నెహ్రూ, గుబ్బల భాస్కరరావు, చోడిశెట్టి కృష్ణ, కంచిమర్తి లావణ్య, చెల్లుబోయిన సూర్యప్రకాశరావు, దోలూరి కృష్ణకాంత్, వాసిశెట్టి త్రిమూర్తులు, పుణ్యముత్తుల వెంకటరమణ, గండి ఏడుకొండలు, గండి గోవిందరాజు, వెరమనేడి సుబ్రహ్మణ్యం, బాలిక సూరిబాబు, వాజిశెట్టి నారాయుడు, గండి నూకబాబు, శ్రీపాదం సత్తిబాబు, శ్రీపాదం శివాజీ, శ్రీపాదం రాంబాబు, నక్క వీరన్న, గండి పట్టాభి రామయ్య, శ్రీపాదం రవణ, గండి దుర్గాప్రసాద్, ఎర్రమనేటి రామస్వామి, పుణ్యమత్తుల సతీష్, శ్రీపాద మహేష్, పుణ్యమత్తుల విజయ్ కుమార్, అనుసూరి రాంబాబు, కమ్మిడి సీతామహా లక్ష్మి, పిల్లి పెంటయ్య, పుణ్యమత్తుల దుర్గాప్రసాద్, పుణ్యముత్తుల పాపారావు, శ్రీపాదం శ్రీను, నక్క రాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసుల్లో ముగ్గురికి ఏడాది జైలు శిక్ష

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** చెక్ బౌన్స్ కేసులో ముగ్గురికి ఏడాది జైలు శిక్ష, భారీగా జరిమానాలు విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ సోమవారం తీర్పు చెప్పారు. అనేక వాదోపవాదాలు అనంతరం పొట్నూరి అప్పారావు ఫిర్యాదు మేరకు మీసాల బంగారు నాయుడు అనే ముద్దాయికి సంవత్సరం జైలు, ఐదు లక్షల జరిమానా విధించారు. అలాగే వెంకట రమణ ఫిర్యాదు మేరకు మీసాల బంగారునాయుడు అనే ముద్దాయికి ఏడాది జైలు, నాలుగు లక్షల జరిమానా, ఎం.అప్పలకొండమ్మ ఫిర్యాదు మేరకు జి. అప్పలనారాయణ అనే ముద్దాయికి ఏడాది జైలు, 12 లక్షలు జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు చెప్పినట్లు కోర్టు అధికారులు తెలిపారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan